
అమ్మరూపం.. దేదీప్యమానం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జిల్లావ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం ఇవ్వగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


హుస్నాబాద్: రూ. 2.16 లక్షల నోట్లతో దుర్గామాత అలంకరణ


వర్గల్: లలితాపరమేశ్వరిదేవిగా వర్గల్ విద్యాధరి


దుబ్బాక: అన్నపూర్ణదేవిగా అమ్మవారు


సిద్దిపేట: లలితాపరమేశ్వరిదేవిగా అమ్మవారు


హుస్నాబాద్: గాజులతో అమ్మవారి అలంకరణ

క్లుప్తంగా

ఆర్టీసీ దసరా ధమాకా

గజ్వేల్‌రూరల్: బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు నగదు బహుమతులు అందజేస్తున్నట్టు జీపీపీ (గజ్వేల్–ప్రజ్ఞాపూర్) ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ బస్‌స్టేషన్లలో పురుషులు, మహిళలకు వేర్వేరుగా లక్కీ డ్రా బాక్సులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈనెల 30 వరకు బస్సుల్లో రాకపోకలు సాగించే ప్రయాణికులు టికెట్ల వెనుక చిరునామా, ఫోన్ నంబర్ రాసి బస్సు దిగిన తర్వాత లక్కీ డ్రా బాక్సుల్లో వేయాలని సూచించారు. విజేతలుగా నిలిచే ఐదుగురు మహిళలు, మరో ఐదుగురు పురుష ప్రయాణికులు ఒక్కొక్కరికి రూ. 9,900 నగదు బహుమతి అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ పాల్, ఎస్‌టీఐ కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'పల్లా' గెలుపు కోసం పూజలు



చేర్యాల(సిద్దిపేట): జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని 18 గ్రామాల బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మండలంలోని ఆకునూరు భవానీ రుద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఉల్లెంగుల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందేలా ఆశీర్వదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ట్రస్ట్ చైర్మన్ ఏకానందం అమ్మవారి ప్రసాదాలు, పసుపు కుంకుమ అందించారు.

మల్లన్నకు ముడుపు


ముడుపు కడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ బుధవారం కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలోని గంగిరేణి చెట్టుకు బీఆర్‌ఎస్ శ్రేణులు ముడుపుకట్టారు. కార్యక్రమంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.

నాటుసారా పట్టివేత

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని వంగరామయ్యపల్లికి చెందిన బోడ రవి నాటుసారా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై దామోదర్ బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి గొల్లపల్లి స్టేజీ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో అక్కన్నపేట మండలానికి తరలిస్తున్న 5 లీటర్ల సారాను పట్టుకున్నట్టు చెప్పారు. బైక్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాంగ్రెస్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పట్టణంలోని పలు కాలనీల్లో తిరుగుతూ ప్రజలను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా కాంగ్రెస్ తిరిగి అధికారంలో వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు మజార్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, గయాజుద్దీన్, రాకేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల అడ్డగింత

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని శభాష్ గూడెం ఎస్సీ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కాలనీవాసులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులు కాలనీ మొత్తం చేయకుండా కొంతమేర చేయడం సరికాదన్నారు. కాలనీ మొత్తం వేయాలని డిమాండ్ చేశారు. దీంతో కాంట్రాక్టర్ పనులు ఆపేసి సామగ్రిని అక్కడి నుంచి తరలించారు. దీనిపై అధికారులు స్పందించి కాలనీలో సీసీ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బీజేపీ, కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు


పార్టీలో చేరిన వారితో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆకారం గ్రామానికి చెందిన 30 మందితో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రఘునందన్‌రావు ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఇక కాంగ్రెస్ పరిస్థితి అందరికీ తెలిసిందేనని విమర్శించారు.

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట– భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం, మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాలలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు బుధవారం ఎంపీ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పోతారం మురళి, రాజేశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత తదితరులు

దుబ్బాకలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం

దుబ్బాకటౌన్: దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మున్సిపాలిటీలో బీఆర్‌ఎస్‌కు అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్, మధు, తుమ్మ భాను, పుష్పాంజలి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

గజ్వేల్‌రూరల్: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేసేందుకు గజ్వేల్‌లో ఈనెల 28న జరగనున్న జిల్లా సన్నాహాక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేస్తున్న పార్టీలకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ, ఎంఎస్‌పీ నాయకులు మైస రాములు, ఎంఈఎఫ్ నాయకులు చేబర్తి యాదగిరితో పాటు రాజు, పర్శ రాములు, లింగం, శ్రీనివాస్, మహేష్, నవీన్, స్వామి, కర్ణాకర్, రవి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

బెజ్జంకిని కరీంనగర్‌లో కలుపుతాం


మాట్లాడుతున్న కవ్వంపెల్లి సత్యనారాయణ

బెజ్జంకి(సిద్దిపేట): కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బెజ్జంకి మండలాన్ని కరీంనగర్ జిల్లాలో చేరుస్తామని కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ అభ్యర్థి కవ్వంపెల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. బెజ్జంకి కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం గుండారం సర్పంచ్ భర్త రాజు, బెజ్జంకి, గాగిళ్లాపూర్, దాచారం గ్రామాలకు చెందిన పలువురు పార్టీలో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానకొండూర్‌లో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం


ప్రచారం నిర్వహిస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక: పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందేనని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆత్మగౌరవ యాత్రలో భాగంగా బుధవారం పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ 6 గ్యారెంటీల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు విసుగుచెందారని, ఈ ఎన్నికల్లో పతనం తప్పదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, కొంగరి రవి, ఆకుల భరత్, వెంకట్ గౌడ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాఫ్ట్‌బాల్ పోటీలు

తూప్రాన్: ఈ నెల 19 నుంచి 10వ తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లాల పురుషుల సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు పట్టణ సమీపంలోని బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోడిప్యాక నారాయణ గుప్తా బుధవారం తెలిపారు. క్రీడ పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇందులో తెలంగాణ నుంచి సుమారు 20 పురుషుల జట్లు పాల్గొంటాయని పేర్కొన్నారు. క్రీడాకారులకు గీతాస్కూల్‌లో వసతి ఏర్పాటు చేశామన్నారు.


వర్గల్: తున్కిఖాల్సాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సిద్దిపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బతుకమ్మ సందడి

బతుకమ్మ సంబురాలు కొనసాగుతున్నాయి. బుధవారం మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ప్రధాన సెంటర్లు, చెరువుల వద్ద ఆడారు. అనంతరం బతుకమ్మలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.


హుస్నాబాద్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో..


సిద్దిపేట పట్టణంలోని ఓ కళాశాలలో..


గజ్వేల్‌లో..

సీ– విజిల్‌పై అవగాహన అవసరం


మాట్లాడుతున్న ఆర్డీఓ బెన్ షాలోమ్

ఆర్డీఓ బెన్ షాలోమ్

హుస్నాబాద్: హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులకు సీ– విజిల్‌పై అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ బెన్ షాలోమ్ అన్నారు. బుధవారం ఐఓసీ కార్యాలయం ఎదుట సీ– విజిల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడ చిన్న సంఘటన జరిగినా వెంటనే ఆర్‌ఓ కార్యాలయ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసిన 50 నిమిషాల్లోపు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో మాస్టర్స్ శిక్షకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు హాజరయ్యే పీఓ, ఏపీఓ, ఓపీఓలకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా లెవల్‌లో మాస్టర్ ట్రినర్స్‌ను నియమించినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు విధుల బాధ్యతపై పీఓ, ఏపీఓ, ఓపీఓలకు పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రవీందర్‌రెడ్డి, సంజీవ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ దుస్తుల అందజేత



జగదేవ్‌పూర్(గజ్వేల్): వికాస పిల్లలకు సేవ చేయడం సంతోషంగా ఉందని మర్కూక్ జెడ్పీటీసీ మంగమ్మ అన్నారు. మండలంలోని అలిరాజ్‌పేటలో ఎస్వీవి (రోస్) సంస్థ ఆధ్వర్యంలో వికాల పిల్లలకు బతుకమ్మ, దసరా కానుకగా కొత్త దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 16 ఏళ్లుగా పిల్లలకు కొత్త దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, సంస్థ డైరెక్టర్ నవిత, సిబ్బంది పాల్గొన్నారు.

◆ పాఠశాలల ఏర్పాటు హర్షణీయం

సిద్దిపేటకమాన్: బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో అగ్రవర్ణ పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పడం హర్షణీయమని తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు అన్నారు. బుధవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, దేవయ్య, నర్సింగ్, కవిత, స్వరూప, లలిత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

◆ కార్యాలయం ప్రారంభం

తొగుట(దుబ్బాక): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే బాధ్యత జర్నలిస్టులదని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి అన్నారు. మండలకేంద్రంలో ప్రెస్‌క్లబ్ నూతన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, రమణారావు, శ్రీనివాస్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

◆ మహాసభలను విజయవంతం చేయండి

బెజ్జంకి(సిద్దిపేట): ఈనెల 29, 30వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే ఏఐవైఎఫ్ రెండో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆసంఘం మండల ప్రధాన కార్యదర్శి దొంతరవేని మహేష్ పిలుపునిచ్చారు. బెజ్జంకిలో బుధవారం మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సమగ్ర యువజన, విద్యా విధానం కోసం నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ రూపొందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బొనగిరి రూపేష్, నాయకులు శ్రావణ్, రాకేష్, బాబు, కమలాకర్

◆ పరామర్శ

కొండపాక(గజ్వేల్): మండలంలోని బందారం గ్రామానికి చెందిన ఎంపీపీ ర్యాగల్ల సుగుణ భర్త దుర్గయ్య తండ్రి సోమయ్య మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఆరెపల్లి మహదేవ్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ పరామర్శించారు.

◆ అన్నదానం

మిరుదొడ్డి(దుబ్బాక): దేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపం వద్ద కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి సంపత్ కుమార్, మండల విజయ భాస్కర్‌రెడ్డి, సిరినేని కిరణ్ సాయినాథ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

◆ సన్మానం

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని కొత్తదొమ్మాటకు చెందిన రైతు రేకులపల్లి ఇంద్రసేనారెడ్డిని బుధవారం ఆర్మూరుకు చెందిన శ్రీరామ సీడ్స్ కంపెనీ సిబ్బంది సన్మానించారు. కంపెనీకి చెందిన అఖిల–325 రకం వరి సాగు చేసి అధిక దిగుబడి సాధించిన ఆయనను వ్యవసాయ క్షేత్రంలో సర్పంచ్ కొలిపాక భిక్షపతితో కలిసి కంపెనీ ఆర్‌ఎం మాదవరెడ్డి, ఎస్‌ఓ మహిపాల్‌రెడ్డి సన్మానించారు.

◆ బీజేపీ టికెట్ కేటాయించాలి

దౌల్తాబాద్(దుబ్బాక): దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ బీఫామ్ ఇస్తే పోటీ చేసి గెలుస్తానని చేగుంట మండలం పులిమామిడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్, నియోజకవర్గ బీజేపీ నాయకుడు నాయిని రాజగోపాల్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. గత ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేసినట్లు గుర్తు చేశారు. పార్టీ అధిష్టానం మేరకు నడుచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సత్తు రాజిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సంజీవరెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు నర్సింహులు, రత్నయ్య, నాయకులు ఉపేందర్‌రెడ్డి, వెంకట్, మధు, భిక్షపతి, ముత్యాలు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.